కర్నూలు । నంద్యాల
వార్త
11 జూన్, 2024 మంగళవారం పేజీలు 4

# యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకిసేవ

**బనగానపల్లె ,జూన్ 10, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా, వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకిలో కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం



ఆలయ ప్రాంగణంలో పల్లకి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకిసేవ అనంతరం స్వామివారి తీర్ధప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, చిన్న, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ప(క)త్తి..!

- మార్కెట్‌లో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు..
- గ్రామాల్లో విడిగా(లూజు) విత్తనాల పేరుతో అమ్మకాలు..
- అరువు పేరిట రైతుకు అంటగడుతున్న వైనం..
- నష్టపోతున్న రైతులు..పట్టించుకోని అధికారులు..
- వ్యవసాయాధికారులు దళారులు కుమ్మక్కు..?



నకిలీ విత్తనాలు పత్తి రైతుల మెడపై కత్తిలా మారుతున్నాయి.. ఖరీఫ్ సాగు ప్రారంభం కావడంతో ఇప్పటికే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు యధేచ్ఛగా సాగుతున్నాయి..ముఖ్యంగా కావేరి, యుఎస్, అధ్యా,భౌన్సర్, 609, గాయిత్రి గోల్డ్, వేద, జాదూ, నందిని, శక్తిప్లస్, సదానంద తదితర రకాల పేరుతోఈ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారు.. ఇవి నకిలీవా..లేదా అసలివా అనేది తెలియడం లేదని రైతులువాపోతున్నారు..ఖరీఫ్ ప్రారంభం కావడంతో పాటు వర్షాలు కురుస్తుండడంతో జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు జోరందుకున్నాయి.. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాలు, ప్రధాన గ్రామాల్లోనూ కూడా ఈ నకిలీ విత్తనాలుసరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది..వీటికి సంబందించి విక్రయాలు సాగించే దళారులతో వ్యవసాయ శాఖలోని కొందరు కీలక అధికారులు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..

**కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త**
జిల్లా పరిధిలో పత్తి సాధారణ సాగు సుమారు ఐదు లక్షల ఎకరాల్లో ఉంటుంది.. గతంలో నాలు గున్నర లక్షల ఎకరాల్లో సాగు అయింది..ఈ ఏడాది సాగు లక్ష్యం నాలుగున్నర లక్షల ఎకరాలు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది.. కాగా సాగు పెరుగుతున్నా నకిలీ విత్తనాలపై అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. నకిలీ విత్తనాల విక్రేతలకు పెద్దల అండ దండాలు ఉన్నట్లు కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. జిల్లాలో ప్రముఖపట్టణాల్లో,నగరాలల్లో, మండలాల్లో యధేచ్ఛగా నకిలీ....

2లో

# పెద్ద ఆసుపత్రిలో.. నామినేటెడ్ సూపరింటెండెంట్..!?

- జూనియర్‌కు సూపరింటెండెంట్ పదవి ఇవ్వడంపై విమర్శలు
- సీనియార్టీ జాబితాలో 80 నంబర్‌లో ఉన్న ప్రస్తుత సూపరింటెండెంట్
- పదుల సంఖ్యలో ఉన్న సీనియర్లు జూనియర్‌కు సలాం కొట్టాల్సిందేనా
- మాజీ సీఎస్ జవహార్ రెడ్డి మంత్రాంగంలో ఓ నిర్ణయం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తెలుగుదేశం నాయకులు



**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త :**
కర్నూలు జనరల్ ఆస్పత్రికి ప్రస్తుతం డా.ప్రభాకర్ రెడ్డి సూపరింటెండెంట్‌గా ఎఫ్ఏసీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన నియామకం పూర్తిగా రాజకీయ కోణంలోనే జరిగిందనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. సాధారణంగా సీనియర్లకు సూపరింటెండెంట్ పదవి ఇస్తారు. అంతేకాక కర్నూలు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ పదవి అడిషనల్ డీఎంఈ క్యాడర్ పోస్ట్. ప్రస్తుతం సూపరింటెండెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభాకర్ రెడ్డి తాజాగా ప్రభుత్వం ఇచ్చిన సీనియారిటీ ప్యానల్లో 80వ స్థానంలో ఉన్నాడు. కానీ ఆయన సూపరింటెండెంట్ బాధ్యతలు చేపట్టడంతో ఆయన కన్నా సీనియర్లు పలువురు ఆయనకు నమస్కారం చెప్పడంతో పాటు.. ఆయన ముందు ఒదిగి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. సదరు సీనియర్లు ఆ పదవికి నూటికి నూరుపాళ్ళు అర్హులే. అయితే వారికి లేనిది ఈయనకు ఉన్నది కేవలం రాజకీయ ప్రాబల్యం మాత్రమేనని చర్చ జరుగుతోంది. కర్నూలు జనరల్ ఆస్పత్రి పరిధిలో పనిచేసే డాక్టర్లలో ఆయన కన్నా 11 మంది సీనియర్లు ఉన్నారు. వారందరూ జూనియర్‌కు సలాం కొడుతూ తిరగడం.. గత ప్రభుత్వ నేతలకే చెల్లిందని బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇదంతా ఒక మంత్రి వలన జరిగిన తతంగమని.. ఆ మాజీ మంత్రి కారణంగా కర్నూలు జిల్లాలో వైద్య శాఖ అబాసుపాలైందని... రాజకీయ నాయకులు దుమ్మెత్తి పోస్తున్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపల్స్‌గాను, టీచింగ్ హాస్పిటల్స్‌కు సూపరింటెండెంట్‌గాను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది అక్టోబర్ 19వ తేదీన 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్యానల్ లిస్టును విడుదల చేసింది. అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయా లని కోరింది. సదరు ప్రభుత్వం జారీ చేసిన ప్యానెల్ లో 178 మంది వైద్యులు పేర్లు ఉన్నాయి. అందులో తాజాగా రిటైర్డ్ అయిన డాక్టర్ వెంకట రంగారెడ్డి ఎనిమిదవ స్థానంలో ఉన్నాడు. ఆయన తరువాత సీనియర్లు రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది ఉన్నారు. ఇతర ప్రాంతాల వారిని కర్నూలు ఆసుపత్రికి పర్యవేక్షకుడిగా నియమించేందుకు అభ్యంతరమైతే... డాక్టర్ వెంకట రంగారెడ్డి తర్వాత కర్నూలు జనరల్ ఆస్పత్రిలోనే....

• వివరాలు 2లో

కర్నూలు పెద్ద ఆస్పత్రిలో సూపరింటెండెంట్ పదవి నామినేటెడ్ పోస్టా.. ? అని తెలుగు తమ్ముళ్లు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. అర్హత అనుభవంను బట్టి ఇచ్చే సూపరింటెండెంట్ పోస్టును గత ప్రభుత్వం వారిపార్టీ మద్దతుదారులకు ఇచ్చిందని విమర్శిస్తున్నారు. దీంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడిందని.. అంతకుమించి పెద్ద ఆసుపత్రిలో ప్రజాధనం పక్కదారి పట్టిందని మండిపడుతున్నారు. సీనియర్లు ఆ పదవి కోసం ప్రయత్నిస్తే నాటి చీఫ్ సెక్రటరీ జవహార్ రెడ్డి ఆ పోస్టు వైసీపీ విధేయులకే రిజర్వు అని చెప్పినట్లు విమర్శలున్నాయి. తమ ప్రభుత్వం ఇలాంటి చౌకబారు రాజకీయాలకు పాల్పడదని.. అర్హత ఉన్న వారికి అందలం ఇస్తామని చెబుతున్నారు. ఏది ఏమైనా అతి త్వరలో పెద్ద ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా అర్హులకే ఇస్తామని చెబుతున్నారు.

# లిక్కరు పాలసీలో.. భారీ కుట్ర..!?

: పలువురిపై బిగిసుకుంటున్న ఉచ్చు?
: 20వేల కోట్ల భారీ అవినీతటా?
: అబ్కారీ శాఖలపై నూతన ప్రభుత్వం ఆరా..?
విచారణకు సిద్దం..!?



**నంద్యాల, జూన్ 10 ప్రభాతవార్తప్రతినిధి:**
రాష్ట్రంలో 2019నుండి 2024 వరకు లిక్కరుపాలసీలో బారీ కుట్ర జరిగిందని.. నూతన ప్రభుత్వం దానిపై విచారణ చేపట్టుతున్నట్లు అత్యంత విశ్వసీయంగా తెలుస్తోంది, ముఖ్యంగా అబ్కారీ శాఖలో జరిగిన ఈ కుంభకోణంపై చిట్టా తయారు చేస్తున్నట్లు సమాచారం.. పాత పాలసీ విదానంకు స్వప్తి చెప్పి పాత పద్దతినే మద్యం అమ్మకాలు చేయనున్నారు. అందులో బాగంగనే ఈ పాత పద్దతి.. తుదిరూపకల్పన ఈ నెల 14న వెలువడనున్నట్లు సమాచారం దీనితో పాటు గత ప్రభుత్వం హయాంలో దాదాపు 20వేల కోట్లు బారీగా అవినీతి జరిగినట్టు దానిపై విచారన చేస్తున్నట్లు సమాచారం. ఈఅవినీతిలో బాగస్వాములైన వారి చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. మద్యం పాలసీలో ఎన్నడు కనివిని ఎరుగని బ్రాండ్లను తెర మీదకు తెచ్చి, బారీగా సొమ్ము చేసుకున్నారనే అరోపనలు వినిపిస్తున్నాయి. గత తెలుగు దేశం ప్రభుత్వ పాలసీ వివరాలోకి వెల్లితే బేవరేజెస్ కార్పరేషన్‌కి రాష్ట్ర ఎక్సైజ్ కమీషనరుగా విడివిడిగా ఐఎయస్ అదికారులుండేవారు. ఎక్సైజ్ కార్పరేషన్ కమీషరు మద్యం పాలసీను ధరలను నిబందనలను నిర్ణయిస్తే బేవరేజేస్ కంపెనీకి చెందిన యండి మద్యం సరఫరా చేస్తూ విదులు నిర్వహించే వారు అందుకు బిన్నగా వైకాపా ప్రభుత్వం అదికారములోకి రాగనే రెండు విబాగాలకు కలిపి ఒకరినే నియమించింది. అక్కడి నుండి పక్కా ప్లాన్ ప్రకారము 2019లో స్టాండర్: బ్రాండు లిక్కరు కంపెనీలకు ఇవ్వవలసిన బకాయిలను కావాలనే అపివేసి నూతన మద్యం పాలసీ అంటు కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి లిక్కరు కంపెనీల సప్లయర్లకు గతంలో చెల్లించే దర కన్నా అదికంగా మూడు రెట్లు దరను పెంచి ప్రభుత్వాని అయినవారికి అనుకూల వ్యక్తులకు పార్టిలోని బడా నాయకులలిక్కరు కంపెనీలకు (టెండర్ల చట్టంలో లోసుగును ఉపయోగించి) ఎప్పుడు చూడని వినని లేబుల్స్ అప్ప చెప్పారనే అరోపనులు వినిపిస్తున్నాయి. అందకు గాను కోట్లు బారీ ప్రతిపలం నాటి ప్రభుత్వం పాలకులకు పెద్దలకు అదికారుల ద్వారా జేబులని ఒపుకున్నారనే అరోపనులు నేటి ప్రభుత్వం చేస్తోంది?ఒక బాటిల్ ఖరీదు 20రూపాయలు సప్లయర్ నుంచి కొనుగోలు చేస్తే దానికి వైన్ దుఖాణల అద్దెలునిర్వహణ వ్యయం పదిరూపాయలు కలిపి 30 రూపాయములు మరియు దీనికి మరో వంద రూపాయలు అదనముగా చేర్చి ఒక బాటిల్ దర 130రూపాయలు అమ్మకాలు జరిపారనే నేటి ప్రభుత్వం అరోపనలు.అనుకుంటే అదనముగా ఉన్న వంద రూపాయలును ఎక్సైజ్ డ్యూటీ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటి వ్యాట్ అడిషనల్ వ్యాటగ్ రాష్ట్ర ప్రభుత్వ అదాయం వనరుగా జమ చేసేవారని అరోపిస్తున్నారు. అలా రోజుకు 70కోట్లకు పైగా పుబారు 60నుండి 70కట్లోపైగా అమ్మకాలు జరిగేవిని తెలుస్తోంది. ఈవిదముగా వచ్చే రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటిని చూపించి బ్యాంకుల్లో తనాఖా పెట్టి సుమారు25వేల కోట్లుఅప్పు తెచ్చారనే అరోపనలు వినిపిస్తున్నాయి. తిరిగి బ్యాంకుకు రోజువారిగా 60కోట్లు అన్‌లైన్‌లో చెల్లించేలా ఒప్పందము ఉందిన సమాచారము?ఈ ఒప్పందాని బురడీ కొట్టించినగదు రూపంలో

• వివరాలు 2లో

# వైసీపీ కార్యకర్తల పై దాడులు చేస్తే తిప్పి కొడతాం..!

- తన సహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దు
- తనకు ఓటువేసి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు - మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె ,జూన్ 10, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు సోమవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2024 శాసనసభ ఎన్నికల్లో తనకు 85వేల ఓట్లువేసిన నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కులాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు రూ.1645కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా వైఎస్సార్‌సీపీ పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అభివృద్ధికి రూ.1647కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు తన మీద నమ్మకంతో 2019 ఎన్నికల్లో గెలిపించిన సందర్భంగా వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తన వంతుగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. అభివృద్ధికి సహకరించిన బనగానపల్లె నియోజకవర్గ అన్ని శాఖల అధికారులతోపాటు జిల్లా ఉన్నతాధికారులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈనెల 4వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ జరిగిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోనే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చల విడిగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల పై దాడులు చేయడం హేయమైన చర్య అని చెప్పారు. గతంలో కూడా ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయని ఎవరు కూడా కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని చెప్పారు. అయితే ఈసారి తెలుగుదేశం పార్టీ కొత్త సాంప్రదాయలకు తెరలేపిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నా కూడా తాము సంవయనం పాటిస్తున్నామని పేర్కొన్నారు. అయితే దాడులు ఇలా కొనసాగితే మాత్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని తెలిపారు. దాని పర్యవసనాలు కూడా తీవ్రంగా చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కొత్త ప్రభుత్వానికి మద్దతు తెలిపారని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలా కాకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడితే మాత్రం దాడులను తిప్పికొట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని విధాలా తాను, తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి తెలిపారు.


# గౌరినాథ్‌చౌదరి హత్యలో 16మందిపై.. హత్యకేసు నమోదు..!

**వెల్దుర్తి,జూన్10,ప్రభాతవార్త :**
మండల పరిదిలోని బొమ్మిరెడ్డిలో గౌరినాథ్‌చౌదరి హత్య చేసిన కేసులో 16మందిపై హత్య కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఏ1గా రమేశు, ఏ2గా రామకృష్ణ, ఏ3గా చిన్న పామయ్య,ఏ4గా ప్రవీణ్,ఏ5గా చంద్రశేఖర్, ఏ6గా మధుసూధన్‌రెడ్డి,ఏ7గా ఆనందపద్మనాభ రెడ్డి, ఏ8గా చక్రపాణిరెడ్డి,ఏ9గా భాస్కర్‌రెడ్డి, ఏ10గా జగదీశ్‌రెడ్డి,ఏ11గా జగన్‌మోహన్‌రెడ్డి,ఏ 12గా వెంకటేశురెడ్డి,ఏ13గా మురళీరెడ్డి,ఏ14గా సురేంద్రనాథ్‌రెడ్డి,ఏ15గా తేజేశ్వరరెడ్డి,ఏ 16గా చైతన్యరెడ్డి వైసీపీ పార్టికి చెందిన వారు ఉన్నారు.వీరందరిపై హత్య కేసు నమోదు చేసినట్లు సి.ఐ మధుసూధన్‌రావు తెలిపారు.

# రాజకీయ చరిత్రలు మారీన... రాయలసీమ చరిత్ర మారడం లేదు..!

: సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై ఊసే ఎత్తని ప్రజా పాలకులు
: సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే సీమకు త్రాగు, సాగు నీరు
: రెండు రాష్ట్రాల సరిహద్దులో కృష్ణనదిపై అలుగు నిర్మాణం చేపడుతాం
: రైతన్నల శ్రేయోస్సుకు పాటుపడే ప్రభుత్వమైన సీమ అభివృద్ధిపై నిఘా ఉంచేనా..?
: సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై 8సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్యమం





2లో

**ఆత్మకూరు జూన్10,ప్రభాతవార్త:**
రాయలసీమ ప్రాంతాని సాగునీరు, త్రాగునీరు అందించేందుకు రాజకీయ చరిత్రలు మారీన రాయలసీమ ప్రజల చరిత్రలు మారడం లేదని చెప్పవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల నుంచి ఉప ముఖ్యమంత్రుల వరకు పరిపాలన కొనసాగించిన చరిత్ర రాయలసీమకే దక్కిందని చెప్పవచ్చు. ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు డిప్యూటి ముఖ్యమంత్రులు, ఎంఎల్ఏలు, ఎంపిలు ఉన్న రాయలసీమ అభివృద్దిపై పాలకులు చిన్నచూపు నేటికి చూస్తునే ఉన్నారు. 2016 సంవత్సరంలో మే 28వతేదిన కృష్ణనది సమీపంలోని సంగమేశ్వరం దగ్గర రెండు కొండల నడుమ ప్రవహిస్తున్న నీటి సమీపంలో రాయలసీమ ప్రాంతంలోని కడప, చిత్తూరు, అనంతాపురం, కర్నూలు జిల్లాల నుంచి రైతన్నలు పెద్దఎత్తున్న అక్కడికి చేరుకోని రాయలసీమకు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని అప్పటి ఉద్యమకారులు రైతుల ఆధ్వర్యంలో చందాలు వేసుకోని శంకుస్థాపన చేపట్టారు. గడిచిన 10 సంవత్సరాల పాలనలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై పాలకులకు అధికారులకు ఊసేలేకుండా పోయిందని చెప్పవచ్చు.

# జిల్లా అధికారుల్లో.. టెన్షన్..టెన్షన్..!

- వైసీపీ పార్టీకి కొమ్ముకాసిన అధికారుల వివరాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే




**నంద్యాల విద్య, జూన్ 10, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో ప్రభుత్వం మార్పు జరగడంతో నందా్యల జిల్లాలోని అధికారుల్లో టెన్షన్...టెన్సన్ ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వంలో అయినదానికి కానిదానికి అధికారులు వత్తాసు పలుకుతూ ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టిన సంఘటనలున్నాయి. నంద్యాల జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు వైసీపీ పార్టీకి ఏవరైతే వత్తాసు పలుకుతూ అక్రమంగా ప్రజలను ఇబ్బంది పెట్టి అక్రమ సంపాదనకు దోచుకున్నారన్న అరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల సమాచారాన్ని టిడిపి నాయకులు నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఇరిగేషన్, మండల పరిషత్, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, పంచాయితీరాజ్ శాఖ, ఆర్అండ్‌బి, పోలీస్‌శాఖ, రెవిన్యూ, సమాచార శాఖ వంటి శాఖల్లో పనిచేస్తున్న అధికారుల వివరాలను సేకరించారు. ఓశాఖలో గత మార్చి నెలాఖరుకల్లా రూ.70 లక్షల నిధులు మిగిలి ఉన్నాయని వాటిని ఖర్చుచేసేందుకు ఆ శాఖలోని ఉన్నతాధికారి ఫ్లోరింగ్ పూర్తిచేయడానికి వివిధ పనులకు అ క్రమంగా ఉపయోగించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ శాఖపై ఫరూక్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. డోన్‌కు చెందిన ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డికి ఓ టిడిపి నాయకుడు ఆశాఖలో అనేక అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేశారు. వెంటనే ఎమ్మెల్యే కోట్ల జోక్యం కల్పించుకుని ఆ అధికారి వైసీపీ పార్టీకి తొత్తుగా ఈ ఐదు సంవత్సరాలు వ్యవహారించాడంటా కదా అని ఆ శాఖపై నిఘా పెట్టి అందుకు సంబంధించిన వివరాలు నాకు అందజేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆయన అదేశించారు. జిల్లాలో అనేక శాఖలతో పాటు మున్సిపల్ శాఖలో అవినీతి పేరుకుపోయిందని పలుసార్లు పత్రికలకు ప్రజాప్రతినిధులు మాట్లాడిన సంఘటనలున్నాయి. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది ప్రజాప్రతినిధుల ఇళ్ళలో పనిచేస్తు అక్కడ జీతాలు తీసుకుంటున్నారన్న వైనంపై కూడ నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్ అరాతీసి వివరాలు ఇవ్వాలని ఆ శాఖ ఉన్నతాధికారికి అదేశించినట్లు టిడిపి వర్గాల బోగట్టా. గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ పార్టీకి కొమ్ముకాసిన అధికారుల్లో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని మాకు బదిలీలు తప్పవని ఇప్పటి నుంచే అన్ని సర్దుకుంటూ పాత ఫైల్స్‌ను క్లియర్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని7 అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి కూడ అయా శాఖల అధికారుల వివరాలను సేకరించినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నరో జుల్లో అధికారులదే హవాగా కొనసాగింది. వారు అడిందే ఆటగా, పాడిందే పాటగా ఉంటూ ప్రజల పేరుతో అధికసొమ్ము స్వాహా చేశారన్న ఆరోపణలతో వారు ప్రస్తుతం సమస్యలను ఎదుర్కొవాల్సిరావడం విశేషం. జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ లో నకిలీ విత్తనాలతో రైతులను ఓ ప్రజాప్రతినిధి అధికారుల చొరవతో నట్టేట ముంచారని ఆ అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీ బైరెడ్డి శబరి బహిరంగంగా ప్రకటించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమయింది. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగుమందులు రైతులకు అందకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులతో కుమ్మకై గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు నేటికి నష్టపరిహారం కల్పించకపోవడం రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పెద్ద ఆసుపత్రిలో.. నామినేటెడ్ సూపరింటెండెంట్..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** చాలామంది వైద్యులు ఆ పదవికి అర్హులుగా ఉన్నారు. ప్యానల్ జాబితాలో 16వ నెంబర్లో డాక్టర్ కే.శ్రీనివాస్ ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ కర్నూలు ఉన్నారు. ఆయన తర్వాత న్యూరాలజీ ప్రొఫెసర్ సి.శ్రీనివాసులు ఉన్నారు. ఆ తర్వాత ఆప్తాళమాలజీ ప్రొఫెసర్ కె.రేవతి ఉన్నారు. అదే క్రమంలో ప్యానల్లో 45వ నెంబరులో అనేస్థియా ప్రొఫెసర్ జి విశాల ఉన్నారు. 46వ నెంబరులో ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర్లు ఉన్నారు. 56వ నెంబరులో ఎండోక్రైనాలజీ ప్రొఫెసర్ పి.శ్రీనివాసులు ఉన్నారు. 57వ నెంబరులో జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ రాజశేఖర్ ఉన్నారు. 69 వ స్థానంలో మైక్రో బయాలజీ ప్రొఫెసర్ జాహ్నవి ఉన్నారు. 73లో మైక్రో బయాలజీ ప్రొఫెసర్ రేణుకాదేవి ఉన్నారు. వీరందరినీ కాదని 80వ నెంబర్లో ఉన్న డాక్టర్ ప్రభాకర్ రెడ్డికి సుపరింటెండెంట్గా ఫుల్ అడిషనల్ చార్జి ఇస్తూ గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయనకు ముందు ఉన్న 79 మంది సీనియర్లు ఆయనకు సలాం కొట్టాల్సిన పరిస్థితి వస్తుందా అనే ప్రశ్న వినిపిస్తోంది. ముఖ్యంగా కర్నూలు ఆసుపత్రిలోనే ఆయన కన్నా సీనియర్లుగా ఉన్న పదిమంది ఆయన చెప్పిన పని చేస్తూ ఆయనకు వినయంగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. అంతే కాదు సదరు అధికారిని సీనియర్లు హెచ్ఓడీలు కలవాలంటే కండిషన్లు పెట్టారు. ఈ పరిస్థితి చాలా దారుణమని తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శిస్తున్నారు.

కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా ఉన్న డాక్టర్ కే.చిట్టి నరసమ్మ సైతం ప్యానల్ లో 61వ నెంబర్ సీనియార్టీ కలిగి ఉన్నారు. అక్కడ కూడా సీనియర్లకు అన్యాయమే జరిగింది. సీనియర్లు ఆ పోస్టుల కోసం నాటి సీఎస్ జవహర్ రెడ్డిని కలిశ్వారని వారికి ఆయన సానుకూలంగా స్పందించలేదని తెలుస్తోంది. ఆ పదవులు ఆ పార్టీకే రిజర్వు అనే కోణంలో మాట్లాడారని విమర్శలున్నాయి. ఈ విధంగా కర్నూలు జనరల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ పదవి నామినేటెడ్ పద్ధతిన ఇస్తున్నారా... అర్హత ప్రకారమిస్తున్నారా అనేది అంత చిక్కడం లేదని చర్చ జరుగుతోంది. ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వంలో ఆస్పత్రి పర్యవేక్షకుడిగా సుమారు నాలుగు సంవత్సరాలు పనిచేసిన నరేంద్రనాథరెడ్డి సైతం అడిషనల్ డీఎంఈ క్యాడర్ లేకపోయినా ఇన్చార్జి పేరుతో ఏళ్లకు ఏళ్ల సూపరింటెండెంట్ పదవిలో కొనసాగాడు. అప్పుడు కూడా పలువురు సీనియర్లు ఆయనకు సలాం కొట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అదేవిధంగా జిల్లా వైద్య శాఖ అధికారిగా డాక్టర్ రామగిడ్డయ్య నాలుగు సంవత్సరాలు పనిచేశాడు. ఆయన పనితీరుపై ఇద్దరు కలెక్టర్లు బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా సమీక్ష సమావేశంలో అప్పటి మంత్రులు ఎమ్మెల్యేలు సైతం ఆయన పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఆ మంత్రి ఆయనను వెనకేసుకొరావడంతో రామగిడ్డయ్య నాలుగు సంవత్సరాలు జిల్లా వైద్యశాఖ అధికారిగా పనిచేశాడని వైద్యశాఖలో చర్చ జరుగుతుంది. ఈ విధంగా కర్నూలు జిల్లాలో అటు పెద్ద ఆసుపత్రిని.. ఇటు వైద్య శాఖను మాజీ మంత్రి ఒకరు పూర్తిగా నిర్వీర్యం చేశారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అయితే తమ ప్రభుత్వంలో ఇలాంటి చౌకబారు పనులకు అవకాశం ఇవ్వమని కచ్చితంగా అర్హతలకే అధికారం ఇస్తామని.. ప్రజా శ్రేయస్సు తమకు ముఖ్యమని నాయకులు చెబుతున్నారు. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ నాయకులు చెబుతున్న తీరుబట్టి వైద్య శాఖలో మార్పులు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## నకిలీ ప(క్ర)త్తి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విత్తనాలను అమ్ముతున్నట్లు సమాచారం.. వీటిని కొనుగోలు చేసి దిగుబడి రాక పత్తి రైతులు పూర్తిగా నష్టపోతున్నారు.. ఎలాంటి అనుమతులులేకున్నా జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల వివిధ పేర్లతో ఉన్న ప్యాకెట్లలో, గ్రామాల్లోనైతే లూజు విత్తనాలపేరుతో ఈ విక్రయాలు సాగుతున్నట్లు రైతుల ద్వారా తెలుస్తోంది.. తక్కువ ధరతో నాణ్యమైన దిగుబడివస్తుందంటూ రైతులకు ఆశ చూపుతున్నారు.. మార్కెట్లో 400 గ్రాముల పత్తి విత్తనాల ప్యాకెట్ రూ.800 నుంచి రూ.1000 వరకు ఉంటే, నకిలీ విత్తనాలను కిలో రూ.700ల నుంచి 800ల వరకు విక్రయిస్తున్నారు.దిగుబడి సరిగ్గా రాకపోతే డబ్బు వెనక్కి ఇస్తామని కూడా నమ్మబలుకుతున్నారు.. కొన్న విత్తనాలకు రశీదులుమాత్రం ఇవ్వడం లేదు..నకిలీ విత్తనాల వల్ల మోసపోయామని తెలుసుకున ్న రైతులు విక్రయదారులను ప్రశ్నిస్తేభూమి సరిగా లేదనో, నీరు సరిగా అందలేదనో సాకులు చెబుతుండడం షరా మామూలుగా మారింది.. జిల్లాలోకొన్ని ఏళ్లుగా ఇదే తంతు సాగుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శలున్నాయి..విత్తనాలను అరువుపై కూడా విక్రయిస్తున్నారు. ఈ అరువుకు సంబందించి అప్పుగా ప్రాంసరీ నోట్రాసుకుంటున్నారు.. పంట చేతికి రాక నష్టాల్లో కూరుకుపోయినా కూడా రైతుల నుంచి ముక్కు పిండి మరీడబ్బులు వసూలు చేస్తున్నారు.. నకిలీ వ్యవహారంతో రైతులు అప్పుల పాలవుతున్నట్లు సర్వత్ర చర్చనీయాంశం..

**రైతులు ఈ సూచనలు పాటించాలి:**

: వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి..
: ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థల నుంచి సర్టిఫైడ్ విత్తనాలు కొనుగోలు చేయాలి..
: విత్తనాలు కొన్న వెంటనే మొలక శాతం పరీక్షించుకోవాలి.. కనీసం 75 శాతం మొలక ఉంటేనే వాటిని విత్తనంగా వినియోగించు కోవాలి.. విత్తన సంచులను రైతులు నమూనా వివరాలకు పంట చేతికి వచ్చే వరకు దాచుకోవాలి..

## లిక్కరు పాలసీలో భారీ కుట్ర..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** వారానికి సుమబారు 420కోట్లు రూపాయలు బ్యాంకులో నగదు రూపంలో చెల్లించే చర్యలు తీసుకున్నట్లు సమాచారము.వారంలో మొదటి ఐదు రోజులో వచ్చిన డబ్బులు ప్రతి సోమవారము బ్యాంకుల్లో జమ చేసి శనివారము అదివారలో కొన్న అనదికారిక అమ్మకాలు ద్వారా అదనముగా వచ్చిన సుమారు 60 కోట్లు పక్కాదారా పట్టించారనేతెలుస్తోంది?ఈ ఉదంతాలను రాష్ట్రబిజెపి అద్యక్షరాలు పురందరేశ్వరీ వైన్ దుఖాణాల్లోఅకస్మికంగా తనికీలు జరిపి లెక్క పత్రాలు లేకుండా అనదికారిక అమ్మకాలు జరుగుతున్నాయని రుజువు చేస్తూ తీవ్ర అరోపనలు గతంలో చేశారు. ఇలా అదనంగా వచ్చిన డబ్బులు బారీగా చేతులు మార్చేందుకు ప్రత్యేకంగా మ్యాన్ పవరు ఏజేన్సీని తమవారికే కట్టబెట్టారని అమె నాడే అరోపించారు. ఇలా నాల్గునర్ర సంవత్సరాలుగా రూ 20వేల కోట్లు చేతులు మారాయనే విషయంపై తెలుగు దేశం ప్రభుత్వం మొత్తం వెలికి తీస్తున్నట్లు సమాచారము.ఇలా డిల్లీ లిక్కరు స్కాం కంటే గోరంగా ఇక్కడ జరిగిందని మొత్తం వ్యవహారముపై ప్రభుత్వం సిఐడి చేత విచారణ చేపట్టాలని అదేశాలు జారీ చేపినట్లు అత్యంత విశ్వనీయ సమాచారము చూద్దం ఏమి జరుగుతోందో?

## రాజకీయ చరిత్రలు మారిన... రాయలసీమ చరిత్ర మారడం లేదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాయలసీమను ఎడారి ప్రాంతంగా చేస్తున్న పాలకులకు ఇప్పటికైన కన్నువిప్పు ఎందుకు కావడం లేదని రాయలసీమ ప్రజలకు విమర్శలు చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల కాలం నుంచి రాయలసీమను ఎడారి ప్రాంతంగా ఉంటూ త్రాగునీటికి, సాగునీటికి రైతన్నల కష్టాలు నేటికి కరతేడరం లేదని చెబుతున్నారు. కృష్ణనది పరివాహక గ్రామీణ ప్రాంతాలలో నివాసం ఉంటున్న గ్రామ ప్రజలు శ్రీశైలం బ్యాక్ వాటర్ కోసం ఎన్నో ముంపు గ్రామాలను నీటిలోనే తమ భూములను సర్వం కోల్పోయి నేడు ఆ కుటుంబాలు అని వీదిన పడ్డా రోజులు గడుస్తున్నాయని చెప్పవచ్చు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడుతే 50టిఎంసీల నీటిని నిల్వ ఉంచుకోవడంతో రాయలసీమకు సాగు, త్రాగునీరు కష్టాలు తొలగి పోతాయని జలసాధన కమిటి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి నేటికి తమ ఉద్యమాని కొనసాగిస్తునే ఉన్నారు.

పాలకులు తలుచుకుంటే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పనులు వెంటనే చెపటవచ్చు... గత ప్రభుత్వాల నుంచి ఎన్నో సంవత్సరాల నుంచి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేస్తూ నేటికి ఉద్యమకారులకు సాగునీటి, త్రాగునీటి జలాలపై రాయలసీమ ప్రజల కోసం పోరాటం చేస్తూ చివరకు కేసులను సహితం లెక్కచేయకుండా రైతన్నల శ్రేయోస్సు లక్ష్యం అంటూ ఉద్యమ నేతగా ముందుకు వెళ్తూన్న రాయలసీమ జలసాదన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి తమ కర్తవ్యంను ఎక్కడాను నిర్వీర్యం చేయకుండా సిద్దేశ్వరం అలుగు నిర్మాణమే లక్ష్యమంటూ ముందుకు కొనసాగిస్తునే ఉన్నారు. ఈ నేపథ ్యంలోనే ఎన్నికలు ముగిసిన తర్వాత రాయలసీమ ప్రాంతంలో మరోసారి సిద్దేశ్వరం అలుగు నిర్మాణంపై 8వ వార్షికోత్సవం వేడుకలను రైతులతో కలసి సప్తనదుల సంగమేశ్వరం దగ్గర పెద్దఎత్తున్న కార్యక్రమం చేపట్టారు. రాయలసీమ ప్రాంతంలోని పాలకులు తలుచుకుంటే సిద్దేశ్వరం అలుగు నిర్మాణ పనులను వెంటనే చెప్పటవచ్చుని గుర్తు చేశారు. వీటి ఖర్చు రూ.600లకోట్లతో నిర్మాణ పనులు చేపట్టవచ్చని అప్పటి ఇంజనీరుల ప్రణాళిక సిద్దం చేశారు. అయితే రాయలసీమ ప్రాంతంలోనే ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు ఉన్న రాయలసీమ అభివృద్ధికి అడుగడుగున అడ్డంకులు ఉంటునా ్నయని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు దాటే లోపు కృష్ణనదిపై ఎన్నో ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టేందుకు పాలకులు, అధికారులు ఎందుకు నిర్లక్ష్య దోరణి వ్యవహరిస్తున్నారనది నేటికి రాయలసీమ రైతులకు, ప్రజలకు అర్థం కానీ పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి రాయలసీమ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వం ఇప్పటికైన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పనులు ముందుకు వచ్చి చేపడుతుందా అలాగే వదిలి వేస్తుందా అనే విషయాని వేచిచూద్దాం.

## ముత్తలూరు గ్రామ విఆర్ఏ పీర్ బై మృతి

**ఆళ్లగడ్డ, జూన్ 10, ప్రభాతవార్తః** రుద్రవరం మండల పరిధిలోని ముత్తలూరు గ్రామంలో వి ఆర్ ఏ గా విధులు నిర్వహిస్తున్న పీర్ బై (47) అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు గత కొంతకాలంగా పీర్ బై అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మృతిచెందాడన్నారు. మృతునికి భార్య పీరమ ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు. విఆర్ఏ మృతదేహానికి సోమవారం తహాశీల్దార్ మురళిమోహన్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మృతుని దహన సంస్కారాల నిమిత్తం రెవిన్యూశాఖ తరుపున రూ.15 వేల నగదు ఆర్థికసహాయాన్ని మృతుని భార్యకు అందజేశారు. అలాగే విఆర్ఏ సంఘం తరుపున రూ.5 వేలు అందజేశారు. పీర్ బైకి విఆర్ఏలు తదితరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## 30 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

**ఆళ్లగడ్డ, జూన్ 10, ప్రభాతవార్తః** ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రుద్రవరం మండల పరిధిలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డా.ఎన్ అమర్నాథ్రెడ్డి 30 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా డా.అమర్నాథ్రెడ్డి మాట్లాడుతూ ప్రతినెల 9, 10 తేదిల్లో పిఎం ఎస్ఎం ప్రొగ్రామ్ నిర్వహిస్తామన్నారు.



ఈప్రొగ్రామంలో గర్భవతులకు బిపీ, షుగర్, యూరిన్, హెచ్బిలతో పాటు అన్నివైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వారి ఆరోగ్యపరిస్థితి, గర్భస్త్ర శిశువు ఎదుగుదలకు సంబందించి చెకప్ చేసి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పౌష్టిక ఆహార సూచనలు అందించామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## విరగడానికి సిద్ధంగా ఉన్న చెట్టు

**పత్తికొండ, జూన్ 10, ప్రభాతవార్త**

పట్టణంలోని పోస్టాఫీస్ ఆవరణంలోఉన్న చెట్టు విరిగిపోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరుగక ముందే చెట్టును తొలగించాలని స్థానికులు కోరారు. ప్రస్తుతం గాలి,వాన ఎక్కువగా ఉండడం వల్ల ఆ చెట్టు విరిగిపోవడానికి రెడీగా ఉందన్నారు. ఒకవేళ అది పడిపోతే పోస్టాఫీస్ కాంపౌండ్కు ఆనుకుని ఉన్న ట్రాన్స్ఫార్మర్ మీద పడే అవకాశం ఉందని ఒకవేళ ట్రాన్స్ఫార్మర్ మీద పడితే అక్కడున్న కరెంటు తీగలు రోడ్డుపై వెళ్లే ప్రజల మీద పడే అవకాశం ఉందని కావున ప్రమాదకరంగా ఉన్న చెట్టును అధికారులు తక్షణమే స్పందించి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## నందమూరి బాలకృష్ణకు ఎవరు సాటిరారు

**– బాలయ్య వీరాభిమాని పవన్ కుమార్ యాదవ్**

**బనగానపల్లెరూరల్ ,జూన్ 10, ప్రభాతవార్త:** నందమూరి బాలకృష్ణకు ఎవరు సాటిరారని ఆయనకు ఆయనే సాటి అని తెలుగు యువత మాజీ అధ్యక్షులు కొంగని పవన్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్లో గల బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో హిందుపురం శాసనసభ్యులు, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినం పురస్కరించుకుని ఘనంగా సంబరాలను నిర్వహించారు. అనంతరం బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా కేక్కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సినీ రంగంలో తనదైన ముద్రవేసుకుని అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన తెలిపారు. అలాగే రాజకీయాల్లో కూడా రాణిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారని ఆయన తెలియజేశారు. తదనంతరం తెలుగుయువత మాజీ అధ్యక్షులు పవన్ కుమార్యాదవ్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ అటు రాజకీయ రంగంలో, సినీ రంగంలో నటిస్తూ నందమూరి వంశంలోనే నంబర్వన్ హీరోగా సెంటిమెంట్ సినిమాలతోపాటు యాక్షన్ సినిమాల్లో నటించి తనదైన పాత్ర పోషిస్తూ సినిమా ఇండస్ట్రీలోనే ఎంతో బాలకృష్ణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతేకాకుండా రాజకీయపరంగా హిందుపురం ఎమ్మెల్యే ్యగా ముచ్చటగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయబోతున్న బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలపారు. మున్ముందు బాలకృష్ణ మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి మంచి స్థానంలో నిలవాలని ఆయన కాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఖాసీం, సుబ్రహ్మణ్యం, అక్బర్, విజయ్, నాసీర్, శివ, సాయి, పర్వతం విష్ణు, బాలు, టైలర్ మధు, రషీద్, కంబగిరి, జలీస్ ఉసేన్, ఉదయ్, అల్లబకాష్, ఆరిఫ్, సురేష్, శ్రీధర్, గనియాదవ్, హరి, షఫి, రమేష్, అబేదా, పక్కీరా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిలుస్తోంది రండి...

**మిడుతూరు, జూన్10, ప్రభాతవార్త;** బడి బయట ఉన్న పిల్లలు డిలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అంగన్వాడీ పిలుస్తోంది రండి అనే కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంగన్వాడీ టీచర్లు, పిల్లలతో కలిలసి మిడుతూరులో సెంటర్లో ర్యాలీ నిర్వహించి అంగన్వాడీ ప్రాధాన్యత గురించి వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలు అంగన్వాడీకి రావాలని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడీలో అలవాటు పడేవిధంగా సహకరించాలన్నారు. ప్రభుత్వం పిల్లల కోసం ఎన్నో సౌకర్యాలు ప్రవేశపెట్టి అందుబాటులో



ఉంచిందని, పిల్లలకు భవిష్యత్లో బంగారు భవిష్యత్కు పునాదులు వేసేది అంగన్వాడీలేనని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు జ్యోతి, ఎంఎల్హెచ్పీ మీనా, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పుల్లయ్య, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ 16వ విడత ఇంటింటి ధర్మ ప్రచారం

**చాగలమర్రి ,జూన్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన స్థానిక పాతబస్టాండ్ సమీపంలో ఉన్న శివరామనంద ఆశ్రమం నందు శ్రీ అభినవ శంకరనంద స్వామి సమరసత సేవా ఫౌండేషన్ 16వ విడత ధర్మ ప్రచార కరప్రతాలను సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సహ కన్వీనర్ సల్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ అందరు భక్తిమార్గంలో నడిచి సేవా గుణం కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్న నాటి నుండి భారతీయ సంస్కృతి, పెద్దల పట్ల గౌరవం, దైవచింతన వంటి మంచి విషయాలను అలవర్చుకోవాలన్నారు. ప్రతిఒక్కరు దైవమార్గం వైపు నడిచి ఇతరులకు హాని కలగకుండా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నరసింహశాస్త్రి, సేవా ఫౌండేషన్ మండల సమన్వయకర్త వీరంరెడ్డి భాస్కర్రెడ్డి, నరసింహారావు, ఉపాధ్యాయులు శివశంకర్, రవీంద్రారెడ్డి, దస్తగిరి, శంకర్ సుబ్బారావు, బద్రి నారాయణ, శంకరాచారి, సురేశప్ప, లింగమయ్య, గుత్తి ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న దస్తగిరిస్వామి ఉరుసు ప్రారంభం

**చాగలమర్రి ,జూన్ 10, ప్రభాతవార్త:** ఈనెల 12వ తేది బుధవారం శ్రీశ్రీశ్రీ కట్టమీద దస్తగిరిస్వామి ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు అలంసారిగారి మౌలాలి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేది రాత్రి మౌలాలి ఇంటి నుండి గంధం మహోత్సవం, పక్కీర్ల విన్యాసాలతో, మేళతాళాలతో భజాభజింత్రీలతో పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. 13వ తేది గురువారం ఉరుసు మహోత్సవం ఉంటుందన్నారు. ఈ ఉరుసు మహోత్సవానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని అక్కడికి వచ్చిన వారికి రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ అన్నదాన కార ్యక్రమం శెట్టివీడు గ్రామ ప్రజల సహాయ సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఒకటవ బహుమతి రూ.40వేలు ముల్లా షబ్బీర్ అహమ్మద్(చక్రంబీడీ అధినేత) రెండవ బహుమతి రూ.30వేలు ఎస్.రహంతుల్లా(ఎస్ఆర్సీ పూలమండి), మూడవ బహుమతి రూ.20వేలు గిజిగారి కొలిమి షరీఫ్, నాలుగవ బహుమతి రూ.15వేలు గాడి దాదాపీర్, ఐదవ బహుమతి రూ.10వేలు గిజిగారి కొలిమి ఉసేన్వలి, ఆరవ బహుమతి రూ.5వేలు మహబూబ్ బాషా, ఏడు, ఎనిమిది బహుమతులు రూ.3వేలు, 2వేలు అందించబడతాయని, 12వ తేది నిర్వహిస్తున్న ఒంటెద్దు బండి పోటీలకు మొదటి బహుమతి రూ.10వేలు తెలుగుదేశం పార్టీ నాల్గవ ఎంపిటి ఇన్చార్జ్ జెట్టి నాగరాజు, రెండవ బహుమతి రూ.8వేలు చిన్నరాముడు యాదవ్, మూడవ బహుమతి రూ.6వేలు ఉసేన్వలి, నాల్గవ బహుమతి రూ.4వేలు మహబూబ్బాషా(బారిక్ ఛామల్), ఐదవ బహుమతి రూ.3వేలు జమాల్ బాషా, 6,7,8 బహుమతులు రూ.2500, రూ.2వేలు,రూ.1000లు అందించబడతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న పోటీదారులు 9912786137, 9640918230, 9381719968 నంబర్లను సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

## ప్రతి రైతుకు వేరుశనగ విత్తనాలు విరివిగా అందించాలి..

**– రైతు సంఘం డిమాండ్..**

**కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు సంబందించి రైతులు సాగు చేసుకునే నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ విత్తనాలనువిరివిగా అందించి ప్రతి రైతును ఆదుకోవాలని రైతుసంఘం తాలుకా అధ్యక్షులు గోపాల్, మండల కార్యదర్శి తాయన్నలుడిమాండ్ చేసారు.. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగాఏర్పడుతున్న ప్రభుత్వం రైతుల పట్ల వెంటనే స్పందించాలన్నారు.. ముఖ్యంగా ఈ ఖరీఫ్ సీజన్లో చిన్న, సన్నకారు రైతులు సాగు చేసుకునే పంటలకు గానూ వేరుశనగ విత్తనాలను మూడు బస్తాలు అందిస్తుండడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.. మూడు బస్తాలు ఇస్తే వాటిని ఒలిచే సరికి ఎకరాకు కూడా విత్తనాలు సరిపోవడం లేదన్నారు..దీంతో మిగతా విత్తనాల కోసం ప్రైవేట్ సంస్థలను ఆశ్రయిస్తుండడంతో పంటల దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు.. ముఖ్యంగా వ్యవసాయాధికారులు ఖరీఫ్ సీజన్ ప్రణాళికను తయారు చేసి రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం నుండి అందేలా చూడాలన్నారు.అవసరం ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా కేంద్రం నుండి 5 బస్తాల మేరకు వేరుశనగ విత్తనాలను అందించి వాటి ధరలను కూడా నియంత్రించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు..




## ప్రమాణ స్వీకానికి ఫ్రీ బస్సులు- కలెక్టర్ డా జి.సృజన

**: ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం**

**కర్నూలు, జూన్ 10, ప్రభాతవార్త :** ఈనెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజలకు నియోజకవర్గానికి 4 బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఈ అంశంపై జిల్లా కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 4 బస్సులు 11 వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు బయలుదేరి, 12 వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార స్థలికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బస్సుకి 50 మంది చొప్పున నియోజకవర్గానికి 200 మంది ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళదలచిన ప్రజల వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కోఆర్డినేట్ చేసుకొని తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏ పాయింట్ వద్ద బస్సును ఏర్పాటు చేస్తారనే విషయాన్ని ప్రజలకు తెలియచేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా బస్సుల్లో వెళ్ళే ప్రజలకు పాసులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గంలో బస్సులు ఏ పాయింట్ వద్ద పెడుతున్నారనే వివరాలను సోమవారం సాయంత్రం లోపు ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.. టెలీ కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## 12న ఆదోని గ్రామ దేవర మహోత్సవం

**ఆదోనిలీగల్, జూన్10, ప్రభాతవార్త;** ఆదోని గ్రామ మహా దేవర కార్యక్రమాన్ని ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. పట్టణంలోని శ్రీ మారెమ్మ, శ్రీ సుంకులమ్మ దేవతల మహాదేవర మహోత్సవం ఈనెల 12వ తేదీన చిన్నమార్కెట్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదోని గ్రామంలో వెలిసిన అతి పురాతన గ్రామదేవతలైన శ్రీ మారెమ్మవ్వ, సుంకులమ్మ దేవతల మహాదేవర కార్యక్రమాన్ని ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్నామని, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతామన్నారు. భక్తులు ద్వారా కుంభాల ఊరేగింపు ఉంటుందన్నారు. ప్రజలందరూ పాల్గొని దేవర మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే గెలుపునకు అభినందన వెల్లువ



**తుగ్గలి, జూన్ 10, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గంలో ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే గెలుపునకు కీలకంగా మారిన మాజీ జడ్పిటిసి చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్లకు ఆ గ్రామ గిరిజన టిడిపి నాయకులు మోటు సురేష్ మరింత మంది గిరిజన నాయకులతో కలిసి శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే వారి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మిఠాయిలు అందించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మోటు సురేష్ మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్ని వర్గాల వారు ఆర్థికంగా ఎదగాలంటే చంద్రన్నతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ మల్లికార్జున,జనార్ధన్,శివతో పాటు మరింతమంది పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పదవికి రాజీనామా

**పెద్దకడుబూరు,జూన్ 10,ప్రభాతవార్త :** వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి పెద్దకడుబూరు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకోవడంతో తన పదవికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు ఆయన విలేకర్లకు తెలిపారు. ఇంతవరకు తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం

**బేతంచెర్ల, జూన్ 10, ప్రభాతవార్తః** మండల పరిధిలోని సిమెంటునగర్కు చెందిన లూక ప్రకాష్ కుటుంబానికి తోటి మిత్రులు సోమవారం ఆర్థికసాయం అందజేశారు. లూక ప్రకాష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పాణ్యం సిమెంట్ హైస్కూల్ 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమవంతు సహాయంగా నగదును సేకరించి లూక ప్రకాష్ కుటుంబానికి అందించడం జరిగింది. ఎప్పుడు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి : గూడూరు ధనుంజయ

**మద్దికెర, జూన్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని హరిజన కాలనీ నందు తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడును కాలనీ నాయకులు పారా రాఘవేంద్ర ఎటోప సత్కరించి విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు ధనుంజయుడు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించేదే తెదేపా ప్రభుత్వం అని ఇన్నాళ్లు అనుభవం లేని సిఎం ప్రజాపాలన కొనసాగించారన్నారు. ప్రస్తుతం ఎన్నో సంవత్సరాల అనుభవమున్న నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని తన అనుభవంతో ఏ విధంగా ముందుకు తీసుకెళ్తాడో అందరికి అర్థమయ్యేలా తెలుస్తుందన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించే దమ్ము సత్తా ఉన్న ఏకైక ప్రభుత్వం తెదేపా మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీవాసులు,తెదేపా కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాగంపల్లి సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా

**కొత్తపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నాగంపల్లి సొసైటీ చైర్మన్ పదవికి జనార్ధన్రెడ్డి సోమవారం రాజీనామా పత్రాన్ని సొసైటీ సీఈఓ కోటీకి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు నాగంపల్లి సొసైటి ద్వారా అనతి కాలంలోనే రైతుల అభివృద్ధికి కృషి చేశానన్నారు. మార్ట్గేజ్ ఋణాల ద్వారా రూ.2.30 కోట్లు రైతులకు ఇచ్చామని, మండలంలో 9 గోడౌన్లు ఏడాదిలోగా నిర్మించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో రూ.1.24 కోట్లు ఖర్చుచేశామని, జగన్ ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుధాకర్రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనువాసరెడ్డి, నాగఎల్లయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయండి

**మంత్రాలయం, జూన్ 10, ప్రభాతవార్త:**

మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ లక్ష్మణ్ణకార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు.సోమవారం మంత్రాలయంలో నియోజకవర్గంలోని పెద్దకడబూరు,కౌతాళం మండల నాయకులు లక్ష్మణ్ణను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వంలోమనంకూడా భాగస్వాములం కాబట్టి ఎవరుకూడా అధైర్యపడాలి ్సన అవసరం లేదన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జనసేన అధినేత పవన్కళ్యాణ్ ముఖ్య కారణమన్నారు.రాష్ట్రంలో 21 ఎంఎల్ఏ,2 ఎంపి సీట్లు జనసేన పోటీ చేసిందన్నారు.పోటీచేసిన అన్నిస్థానాల్లో విజయం సాధించడం ఒక్క జనసేన పార్టీకే దక్కిందన్నారు.అనంతరం లక్ష్మణ్ణను కార్యకర్తలు,నాయకులు దుశ్శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు సయ్యద్,కరీం ,షరు ్బద్దీన్,మెహబూబ్, వలి,షాషావలి,వీరేష్,చంద్రశేఖర్,రవికుమార్,నరసింహులు,మారయ్య,మహేష్,నాగరాజు,రామానాయుడ ు,హుసేని తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటి ఆచార్యులకు పరిశోధనా ప్రాజెక్టులు

**కర్నూలు విద్య, జూన్ 10, ప్రభాతవార్తః** రాయలసీమ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డా.ఆర్ భరత్కుమార్, డా.పి వెంకటసుందరానంద్, డా.సి విశ్వనాథ్రెడ్డిలకు రూసా ప్రాజెక్టు మంజూరైనట్లు వర్శిటి వైస్ ఛాన్సలర్ ఆచార్య బి సుధీర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రుసా ప్రాజెక్టు డైరెక్టర్ ఈమేరకు ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. 01-06-2024 నుండి 31-05-2026 మధ్య యూనివర్శిటిలోని బోటని, మేథమేటిక్, మేనేజ్మెంట్ విభాగాల్లో చేపట్టె ఈ ప్రాజెక్టులకు మొత్తం రూ.19 లక్షలు కేటాయిస్తు తొలివిడతగా రూ.8.36,000లు విడుదల చేశారని ఆయన తెలిపారు. యూనివర్శిటి ఆచార్యులకు పరిశోధనా ప్రాజెక్టులు మంజూరు కావడం పట్ల వర్శిటి వైస్ ఛాన్సలర్ ఆచార్య బి సుధీర్ ప్రేమ్కుమార్, రెక్టార్ ఆచార్య ఎస్టికె నాయక్, రిజిస్ట్రార్ డా.ఎస్ అంకన్న శుభాకాంక్షలు తెలిపారు.

## రమాకాంత్రెడ్డిని కలిసిన ఎంపిడిఓ,ఆఫీస్ సిబ్బంది

**– శుభాకాంక్షలు తెలిపిన వివిధ శాఖల ఉద్యోగులు**

**పెద్దకడుబూరు, జూన్ 10, ప్రభాతవార్త :**

తెలుగుదేశం కూటమి అత్యధిక స్థానాలతో అధికారాన్ని కైవసం చేసుకోవడంతో గత ఐదు రోజులుగా టిడిపి ముఖ్యనాయకులు,కార్యకర్తలతో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్రెడ్డి నివాసం సందడితో కోలాహలంగా మారింది. సోమవారం ఎంపిడిఓ జనార్ధన్ ఆద్వర్యంలో కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు,వెలుగు ఏపిఎం జనార్ధన్,సిసిలు,విబికెలు రమాకాంత్రెడ్డి ఆయన సతీమణి మాజీ ఎంపిపి శశిరేఖలను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చినందుకు నేతలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఆయా శాఖల ఉద్యోగులు తెలిపారు. అలాగే హిందూపురం ఎమ్మెల్యే,సినీనటుడు నందమూరి బాలకృష్ణకు టిడిపి నేత నరవ దంపతులు రమాకాంత్రెడ్డి,మాజీ ఎంపిపి శశిరేఖ పలువురు టిడిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో బాలకృష్ణ రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టి మరింత ఎత్తుకు ఎదగాలని వారు కోరారు.

# కెజిబివి కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి



**నంద్యాల విద్య, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని కేజీబివి పాఠశాలల్లో కాంట్రాక్టు ఉద్యోగులు విధుల్లోకి తీసుకుంటూ రాష్ట్ర సమగ్ర శిక్ష డైరెక్టరు బి శ్రీనివాసరావు సోమవారం ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారు. 2024-25 విద్యాసంవత్సరానికి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేయుచున్నటువంటి అన్ని క్యాటగిరి వారికి విధుల్లోకి చేర్చుకుంటున్నట్లు ఉత్తర్వులు జారీచేశారు. అయితే వీరు విధుల్లో చేరేముందు వారికి నిర్వహించే ప్రతిభ పరీక్షల్లో 35 శాతం ఫరా ఫ్ర్మన్స్ రావాలని ఆయన అదేశించారు. కస్తూరిబా పాఠశాలల్లో బడి మధ్యలో మానివేసిన వారి కోసం ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. కేజిబివి పాఠశాలలను 10వ తరగతితో పాటు ఇంటర్‌ను కూడ బోధించేందుకు కొన్ని కళాశాలలను ఏర్పాటు చేశారు. ఇది ఫర్ఫార్మన్స్ అధారంగా వారిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. 10వ తరగతిలో ఆ సబ్జెక్టుకు సంబంధించి పాస్ అయిన విద్యార్థుల సంఖ్యకు 15 శాతం బాలికలను ఎన్‌రోల్‌మెంట్ చేయడానికి 10 శాతం, 6 నుంచి 9 తరగతుల వరకు పరీక్షల నిర్వహణ కోసం 15 శాతం ఇంటర్మీడియట్ మొదటి, రెండు సంవత్సరాలకు 30 శాతం విద్యార్థుల ప్రతిభకు వారి హాజరు బట్టి వారికి 5 శాతం, స్టేట్ అవార్డు వచ్చిన వారికి 5 శాతం, హెడ్‌క్వార్టర్‌లో ఉన్నవారికి 10 శాతం, శిక్షణకు హాజరయిన వారికి 5 శాతం వంటి వెయిటేజ్‌ని నిర్ణయించారు. అందులో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్‌కు, సిఆర్‌టిలకు, పిజిటిలకు వివిధ రకాలుగా ఫర్ఫార్మన్స్ పాయింట్లు ఇచ్చారు. ఈకాంట్రాక్టు అగ్రిమెంట్ విధుల్లో చేరడానికి ఈనెల 11 లోపల వారికి సంబంధించిన ఫర్ఫార్మన్స్ పాయింట్లను 35 శాతం కంటే ఎక్కువ వారిని విధుల్లోకి తీసుకోవాలని అదేశించారు. ఈనెల 13న రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ప్రారంభిస్తున్నారు. ఈలోపల వారికి సంబంధించినటువంటి పాయింట్లను నమోదు చేసి రాష్ట్ర కార్యాలయానికి పంపి విధుల్లో చేర్చుకోవాలని ఆయన అదేశించారు.

# నకిలీ పత్తి విత్తనాలు,బయో మందులు అరికట్టాలి



**పత్తికొండ,జూన్ 10,ప్రభాతవార్త** పత్తికొండ డివిజన్‌లో నకిలీ పురుగు మందులు,నకిలీ పత్తి విత్తనాలు, బయో మందులు అరికట్టాలని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండి మల్లికార్జున అన్నారు. బిజెపి ఆద్వర్యంలో సోమవారం వ్యవసాయ శాఖ ఏడిఎకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండి మల్లికార్జున,కిసాన్ మోర్చ అసెంబ్లీ ఇంచార్జ సిసి రంగన్నలు మాట్లాడుతూ పత్తికొండ డివిజన్‌లో ఫర్టిలైజర్స్ దుకాణాలలో నకిలీ పత్తి విత్తనాలు,నకిలీ క్రిమి సంహారక మందులు,బయో ఉత్పత్తులు అమ్ముతున్నారని వ్యవసాయ అధికారులు 15రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని అలాగే ప్రతి దుకాణం వద్ద ధరల పట్టిక స్టాక్ పట్టిక ఏర్పాటు చేయాలని కానీ ఎక్కడా కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. కావున అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి దుకాణ యజమానులపై చర్యలు తీసుకుని రైతుల భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల,జిల్లా కార్యదర్శి రాంపల్లి సురేంద్ర,మండల నాయకులు చంద్రన్న,పులికొండ ఆంజనేయులు, కిసాన్ మోర్చ తుగ్గలి మండల అధ్యక్షులు లింగప్ప,పట్టణ నాయకులు రామ్మోహన్, శంకర్‌బాబు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల అక్రమాలపై విచారణ జరిపించాలి -ఏఐఎస్ఎ



**కర్నూలు విద్య, జూన్ 10, ప్రభాతవార్త:** నీట్ యూజీ 2024 పరీక్ష ఫలితాలలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ దేశవ్యాప్త పిలుపుమేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ నీట్‌యూజి 2024 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై కేంద్రం తక్షణమే విచారణ చేయాలని విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో కూరుకుపోకుండా విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ పరీక్షకు సంబంధించి అవకతవకలుజరిగాయని గతంలో ఎప్పుడు లేనివిధంగా ఈసంవత్సరం నీట్ పరీక్షలో 67 మంది విద్యార్థులు 720/720 మార్కులతో ఫస్ర్యాంకు సాధించడం పలు అనుమానాలకు రేపుతూన్నాయని తెలిపారు. దీనికి తోడు ఈసారి చాల మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారని నీట్ పరీక్షలో (ప్లస్4, 1) మార్కింగ్ విధానం ఉంటుందని ఈలెక్కన 718, 719 మార్కులు రావడం అన్నది సాధ్యమయ్యే పనికాదని దీని గురించి ప్రశ్నిస్తే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్‌టిఏ పొంతలేని సమాధానాలు చెబుతున్నారని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దుచేయాలని అక్రమాలపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోని విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసా నాయకులు పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గెలిచిన సందర్భంగా 101 టెంకాయలు శివునికి సమర్పించుకున్న టిడిపి నాయకులు



**కొలిమిగుండ్ల, జూన్ 10, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శివాలయ దేవాలయంలో సోమవారం బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డి గెలిచిన శుభసందర్భంగా కొలిమిగుండ్ల టిడిపి నాయకుల అధ్వర్యంలో 101 టెంకాయలు శివునికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో గూలి నాగేశ్వర్‌రెడ్డి, కొండమీదపల్లి నాగేశ్వర్‌రెడ్డి, బొట్టుస్వామి, మంగంపేట మద్దయ్య, రాజనేని బ్రదర్స్ మరియు గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగిల్‌విండో చైర్మన్ పదవికి స్వచ్ఛంధంగా రాజీనామా



**హొళగుంద,జూన్ 10,ప్రభాతవార్త :** హొళగుంద సింగిల్‌విండో చైర్మన్ పదవి స్వచ్ఛంధంగా రాజీనామా చేసినట్లు సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో కొత్తగా రాష్ట్ర కార్యదర్శిగా పదవి చేపట్టిన నీరబ్ కుమార్ రాష్ట్రంలోని నామినేటెడ్ పదవులను రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో స్వచ్ఛంధంగా రాజీనామా చేసినట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని సింగిల్‌విండో కార్యదర్శి నీలకంఠ స్వామికి అందచేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం,సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి,శ్రీనివాసులు సహాయ,సహకారాలతో కెడిసిసి బ్యాంక్ సింగిల్‌విండో చైర్మన్‌గా ఎన్నికైనట్లు తెలిపారు. పదవిలో ఉన్నంతకాలం కుల,మత, పార్టీలకు అతీతంగా రైతులకు అందుబాటులో ఉండి తన కర్తవ్యాన్ని నెరవేర్చానన్నారు. తాను పదవిలోకి రాకముందు కెడిసిసి బ్యాంకు చిన్న గదిలో ఉండేదని తాను పదవిలోకి వచ్చాక నూతన భవనాన్ని ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు సహకరించిన ప్రజాప్రతినిధులు,అధికారులు,రైతులు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జి సింగవరం బస్టాండ్ నుండి కెసి కెనాల్ వరకు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి



**కర్నూలు రూరల్,జూన్ 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జి సింగవరం గ్రామ బస్టాండ్ నుండి కెసి కెనాల్ వరకు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అబ్దుల్లా మండల నాయకులు రాము సురేష్ గ్రామ యువకులతో కలిసి ఆర్‌అండ్‌బి సిఈకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి సుంకేసుల గ్రామానికి రోడ్డు వేసే సందర్భంలో రోడ్డుని తొలగించారని అన్నారు. సుంకేసుల రోడ్డు పూర్తి చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ రోడ్డు ఎందుకు వేయలేదని విచారించగా భద్రమైన సిమెంటు రోడ్డు వేయడం కోసం నిలిపివేశారని స్థానికులు తెలియజేశారన్నారు. ఆ రోడ్డు వేసి రెండు సంవత్సరాలైన ప్రభుత్వం మారిపోయినా నేటికీ జి సింగవరం బస్టాండ్ నుండి కెసి కెనాల్ వరకు వేయాల్సిన రోడ్డును వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోడ్డు ప్రమాణం చేసేవారు ఎక్కడుందో వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. మోటార్ సైకిల్‌లో ప్రయాణం చేసేవారు ఆ గుంతల్లో నిలిచిపోయిన మురికినీటిలో పడి గాయాలపాలవుతున్నారని,ఆటోలు,బస్సులు తిరగడానికి కూడా అసౌకర్యంగా ఉందన్నారు. వెంటనే పనులు చేపట్టాలని కోరారు. స్పందించి ఎస్‌సి ఉపశమనం కోసం తాత్కాలిక పనులు చేపడతామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే రోడ్డునిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అబ్దుల్లా,మండల నాయకులు రాము,సురేష్,గ్రామ యువకులు ప్రశాంత్,దివాకర్,శశి తదితరులున్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**మాధవరం(మంత్రాలయం), జూన్ 10,ప్రభాతవార్త:** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ప్రముఖ హీరో,హిందూపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి సంబారాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచుతూ బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో బాలయ్యబాబు జరుపుకోవాలని,భగవంతుడు బాలయ్యబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాఘవేంద్రరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం బాలకృష్ణ అభిమానులు రాఘవేంద్రరెడ్డికి దుశ్శాలువా,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి,బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు ఉసేన్‌ఆలం,బారికి ఉరుకుంద,మైబు, మహమ్మద్,ఇమ్రాన్,యాసిన్ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**నందవరం, జూన్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నందమూరి వంశీకుడు, తెలుగు సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను దేశాయ్ నెట్‌వర్కు కార్యాలయంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు దేశాయ్ గురురాజరావు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాలకృష్ణ అభిమానులు, తెలుగుదేశం, జనసేన ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన తిపిరొట్టెను కత్తించి ఆయన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు బివి జయ నాగేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకున్నామని రాష్ట్ర మంత్రి వర్గ స్థానంలో ఎమ్మెల్యే బివికి చోటు కల్పించాలని నారా చంద్రబాబు నాయుడును కోరారు. ఈకార్యక్రమంలో దేశాయ్ సంజీవ్ స్వామి, రామన్న గౌడ్, దేశాయ్ యూత్ సభ్యులు సాధిక్, తోట పాండు, కల్లెల శివ, దానియేలు, అబ్దుల్, అజయ్, మల్లేష్, తదితర కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రాజీనామా

**మద్దికెర,జూన్ 10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన రేలంపాడు వెంకటేశ్వర్లు రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్‌గా గత కొన్ని సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వ హయాంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే సోమవారం నాడు రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీనామా లేఖను జల వనరుల శాఖ ప్రధాన కార్యదర్శికి పంపడం జరిగిందన్నారు. పదవిలో ఉన్నంతకాలం నిక్కచ్చిగా నిజాయితీగా పని చేయడం జరిగిందన్నారు. పదవిలో ఉన్నంతకాలం నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేయడం జరిగిందన్నారు. నన్ను నమ్మి మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అప్పగించడం జరిగిందన్నారు. తూ.చ తప్పకుండ నా విధి నిర్వహణ నిర్వహించానన్నారు. గొప్పగొప్ప వ్యక్తులతో పరిచయాలు ఏర్పడడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసిన తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్,వైసిపి నాయకులు



**దేవనకొండ,జూన్ 10,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ శాసన సభ్యులుగా గెలిచిన బూసినే విరుపాక్షిని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్,వైసిపి జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్‌రెడ్డి, ఎంపిటిసి నామాల శ్రీను,బెల్ ఈరన్న,మాజీ ఎంపిటిసి చాప ఈరన్నలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ నా విజయానికి 1907మెజార్టీకి కృషి చేసిన తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,సురేంద్రరెడ్డి,మధుసూదన్‌రెడ్డి,శ్రీను,ఈరన్న,గ్రామప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలానికి,తెర్నేకల్ గ్రామానికి అన్ని విధాల సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెన్న వెంకట్రాముడు,కురువ మల్లేష్,డబల్ మాబు,చాకలి బడేసాబ్,దుమ్ము హనుమంతు,గోపి,నాగన్న,యేసేపు,సాల్మన్,ఎర్రన్న,ఎబియం చర్చి సంఘం పెద్దలు,ఫిలిప్, శాంసన్, యేసేపు,మాదన్న,ఆలూరు వైసిపి యువ నాయకులు పులి నరేష్ పాల్గొన్నారు.

# కెఈ శ్యాంబాబుకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

:- టిడిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ



**తుగ్గలి,జూన్ 10,ప్రభాతవార్త :** పత్తికొండ ఎమ్మెల్యే,బిసి సామాజిక వర్గానికి చెందిన కెఈ శ్యాంబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అసమర్థ పాలన కారణంగా పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో వెనుకబడిందన్నారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం బిసి సామాజిక వర్గానికి చెందిన కెఈ శ్యాంబాబు గెలుపునకు టిడిపి నాయకులంతా,ప్రజలు ఏకమై ఆయనకు మద్దతుగా నిలిచారన్నారు. విద్యావంతుడైన పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించి పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలిచి పత్తికొండ నియోజకవర్గ ప్రజల కోరికను తీర్చాలని ఆయన కోరారు.

# జెఈఈ ఫలితాల్లో రావూస్ విద్యార్థి ప్రతిభ

-అల్ ఇండియా 1514 ర్యాంకు



**నంద్యాల విద్య, జూన్ 10, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో రావూస్ కళాశాల విద్యార్థి బివి కార్తీకేయ శర్మ, ఆల్ ఇండియా ర్యాంకు 1514 సాధించారని కళాశాల చైర్మన్ ఎఎంవి అప్పారావు, డైరెక్టరు మోనిచంద్రలు తెలిపారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రారంభం నుంచి కోచింగ్ ఓరియంటెడ్ శిక్షణ నిర్వహిస్తు ప్రతి సంవత్సరం జెఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్‌డు ర్యాంకులతో పాటు నీట్ మరియు ఈఏపీసెట్ నందు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. ప్రత్యేక శిక్షణ ఇస్తు ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన జెఈఈ అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ సుంకయ్యతో పాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలో చేరిక



**ఆదోని,జూన్ 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుప్పగల్ గ్రామ వైసిపి సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి మీనాక్షినాయుడు తెదేపా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన నాగిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామ పంచాయతీ నిధులను మళ్లించి గ్రామాలకు తీవ్ర ఇబ్బందులు పెట్టారన్నారు. గ్రామం అభివృద్ధి చేయాలంటే పంచాయతీలో డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివప్ప, అయ్యన్న,బసవరాజు,శణ్ముఖ,రవి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్, డైరెక్టర్‌ల రాజీనామా



**గడివేముల, జూన్10, ప్రభాతవార్త;** గడివేముల సొసైటీ డైరెక్టర్ పదవులకు సోమవారం నాడు స్వచ్ఛందంగా రాజీనామా సమర్పించారు. సొసైటీ చైర్మన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్‌లు వెంకటేశ్వర్లు, రవీంద్రారెడ్డి తమ రాజీనామాను సీఈఓ ఆదినారాయణకు అందజేశారు. వారి రాజీనామాలను ఉన్నతాధికారులకు పంపినట్లు సీఈఓ తెలిపారు.

# మైనార్టీలకు సముచిత స్థానం కల్పించండి



**మిడుతూరు, జూన్10, ప్రభాతవార్త;** మైనార్టీలకు నామినేటెడ్ పోస్టులు, ఇతర పదవులు కేటాయించి సముచిత స్థానం కల్పించాలని టీడీపీ నాయకులు ఇద్రీస్, మక్బూల్‌లు కోరారు. మిడుతూరు టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. అన్ని రంగాలు, అన్ని వర్గాలు ఆయన హయాంలో అభివృద్ధి చెందుతాయని, ఆ నమ్మకంతోనే ఆయన గెలుపుకు కృషి చేశామన్నారు. ముఖ్యంగా మైనార్టీలను కూడా టీడీపీ పార్టీ గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తే పార్టీకి, ప్రజలకు అంకితభావంతో సేవచేసే అవకాశం కల్పించిన వారవుతారన్నారు. మొదట నుంచి తామంతా రాత్రి, పగలు కష్టపడి టీడీపీ పార్టీకి సేవ చేశామని, కనుక తమను గుర్తించి పార్టీ పెద్దలు తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# ఘనంగా పండిట్ పుట్టరాజ్ గవాయి ఎడ్యుకేషన్ సొసైటీ వార్షికోత్సవ వేడుకలు



**కౌతాళంరూరల్, జూన్10, ప్రభాతవార్త;** శ్రీ పండిట్ పుట్టరాజ్ గవాయి ఎడ్యుకేషన్ సొసైటీ(రి) సీ-టెక్ కంప్యూటర్ ఎడ్యుఏషన్ ట్రైనింగ్ సెంటర్ కౌతాళంలో 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు వార్షికోత్సవ వేడుకలను కరస్పాండెంట్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగీత విద్వాంసులు శ్రీ అంబన్న, మహాదేవ ఓంకార్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబన్న మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కౌతాళం మండలంలో కంపూయటర్ సంస్థ ప్రారంభించి 33 గ్రామాల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సంస్థను ఏర్పాటు చేసిన కరస్పాండెంట్ రమేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణ ఇప్పటికాలంలో ఎంతో విలువైనదన్నారు. డిగ్రీ, బీటెక్, ఎంటెక్ ఏ కోర్సు చేసినా ఉద్యోగం చేయాలంటే ముందుగా అడిగేది కంప్యూటర్ పరిజ్ఞానం ఉందా... శిక్షణ తీసుకున్నారా అని అడుగుతున్నారన్నారు. ఈ కంప్యూటర్ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. విద్యార్థులు వేసవికాలంలో కంప్యూటర్ మరియు స్పెకెనన్‌ఇంగ్లీష్ నేర్చుకునేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ కంప్యూటర్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికెట్లను అందించారు.

# సోయ చిక్కుడులో మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

**బనగానపల్లె ,జూన్ 10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం నందు సోమవారం జాతీయ ఆహార భద్రత మిషన్ అనుబంధమైన జాతీయ నూనె గింజల పథకంలో భాగంగా సోయ చిక్కుడు సాగు, యాజమాన్య పద్ధతుల పై రైతు శిక్షణ కార్యక్రమం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ జి.ధనలక్ష్మి అధ్యతన నిర్వహించి 250 ఎకరాలకు సరిపడ సోయ చిక్కుడు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ జి.ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం వంట నూనెలు అధికంగా విదేశాల నుండి దిగుమతి చేయడాన్ని అధిగమించి నూనెగింజల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నూనెగింజల సాగు ప్రోత్సహిస్తున్నారని ఆమె తెలియజేశారు. నాణ్యమైన విత్తనం 25శాతం వరకు దిగుబడులు పెరుగుదలకు కారణమని వాటితోపాటుగా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం భూవిజ్ఞాన శాస్త్రవేత్త రమణయ్య, సస్యరక్షణ శాస్త్రవేత్త బాలరాజు, సేద్య విభాగ శాస్త్రవేత్త సుధాకర్‌లు మాట్లాడుతూ సోయ చిక్కుడులో ఎరువుల యాజమాన్యం పై వివరించారు. భూసారా ఆధారితంగా ఎరువులువాడి నేల ఆరోగ్యం సంరక్షిస్తూ వ్యవసాయం చేసినప్పుడే అధిక దిగుబడులు సాధించగలమని వారు వివరించారు. సోయ చిక్కుడులో ఎండు తెగులు, వేరుకుళ్లు తెగుళ్ల నివారణకు చేపట్టావలసిన విత్తన శుద్ధి పై అవగాహన వారు కల్పించారు. బోదె పద్ధతిలో సోయచిక్కుడు సాగులో చేపట్టాల్సిన మెళకువలను వారు వివరించారు. అనంతరం తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే భసరా విత్తనాన్ని నందికొట్కూరు మండలంలోని శాసనకోట గ్రామానికి చెందిన వంద మంది రైతులకు అందజేశారు. కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు




**ఆళ్లగడ్డ, జూన్ 10, ప్రభాతవార్త:** సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టిరోజు వేడుకలు సోమవారం ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జనసేన పార్టీ తాలూక ఇంచార్జీ ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగేల సూర్యనారాయణరెడ్డి, జనసేన యూత్ లీడర్ ఇరిగెల భరత్‌కుమార్‌రెడ్డి హాజరయి కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు సజ్జల నాగేంద్ర మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. సినిమాల్లో, రాజకీయాల్లో బసవతారకం క్యాన్సర్ హసప్టల్ చైర్మన్‌గా ఇలా అన్నిరంగాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలకృష్ణ మనకు అదర్శనీయుడు అన్నారు. అభిమానులు సేవా కార్యక్రమాల్లో ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాబు వుశేన్, రంగస్వామి, బాబు, డాలు రత్నమయ్య, గుర్రప్ప, కోటి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీయస్సీ ఫైలుపై సంతకం చేయాలి



**ఆదోనిలీగల్, జూన్10, ప్రభాతవార్త;** కాబోయే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీయస్సీ ఫైలుపై సంతకం చేయాలని డీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క డీయస్సీ నోటిఫికేషన్‌ను కూడా భర్తీ చేయలేదన్నారు. అర్థాంతరంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన డీయసీస్సీ నోటిఫికేషన్‌పై కోర్టు కేసులు పడడంతో వాయిదా పడిందన్నారు. లక్షలాది మంది బీఈడీ, టీటీసీ పూర్తి చేసిన నిరుద్యోగులు డీయస్సీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రస్తుతం ఏర్పడుతున్న కొత్త ప్రభుత్వంలోనైనా సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీయస్సీని విడుదల చేయాలని కోరారు.

**PUBLIC NOTICE**
**TO WHOMSOEVER IT MAY CONCERN**

Take notice that the Registered Sale Deed dated 10-05-2018, Document No. 4761/2018, registered at SRO Nandyal, has been lost at Nandyal. A certificate has been issued by the Nandyal Taluk Police Station to Mr. Venkata Murali Krishna Midatha confirming that the document could not be traced.

If anyone finds the document, kindly return it to Mr. Venkata Murali Krishna Midatha at H.No.21/125-C-18-1, Nandyal. He can be contacted at Cell No. 9440420397.

Please be advised that any attempt to misuse or take advantage of the said document will result in legal action.

**K.SAI SWAROOP**
**ADVOCATE, 8978022022.**

### రహదారుల నిర్మాణపు గుత్తేదారుల అలసత్వంతో...

# వాహనదారులకు రైతులకు అవస్థలు

- రాకపోకలకు ఇబ్బందులు
- ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునేందుకు తప్పని తిప్పలు





**బేతంచెర్ల ,జూన్ 10, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బేతంచెర్ల పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు నూతన రహదారులు నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు అలసత్వం వహించడంతో ఇటీవల కురిసిన వర్షాలతో ప్రత్యామ్నాయ దారులులేక వాహనదారులు ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసుకునేందుకు నీటి కుంటలుగా సాగు పొలాలు మారాయని రైతులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెన్నంశెట్టిపల్లె నుండి డోన్ వరకు దాదాపు రూ.750కోట్లతో ఎన్‌హెచ్ 340బి జాతీయ రహదారిని ఓ గుత్తేదారుడు వేయడం ప్రారంభించాడు. ఈ రహదారి ఎప్పుడు వాహనాలతో రద్దీగా ఉంటుందనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం, పాలకులు దూరాన్ని తగ్గించడంతోపాటు ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉంటుందని జాతీయ రహదారాని మంజూరు చేయడం జరిగింది. రహదారి నిర్మాణం చేపట్టే ముందు సంబంధిత రహదారిలో ఏదైనా వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగే విధంగా ఉంటే అంతే మెరుగైన ప్రత్యామ్నాయ రహదారులను ఏర్పాటుచేసి పనులను ప్రారంభించాల్సి ఉంటుంది. అలాగే రహదారికి ఇరువైపులా ఉన్న రైతుల పొలాలకు ఎలాంటి ఇబ్బందులులేకుండా రహదారి నిర్మాణం చేపట్టడం, రహదారికి ఏదైనా ప్రైవేటు వ్యక్తుల భూములు అవసరమైతే వాటికి నిబంధనల మేరకు ఆయా రైతులకు డబ్బులు చెల్లించిన తరువాతే పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే 340బి జాతీయ రహదారిని గుత్తేదారుడు అలాంటివేమి అంతగా పరిగణలోనికి తీసుకోకుండానే పనులు ప్రారంభించినట్లు తేటతెల్లమవుతుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్‌ఎస్ రంగాపురం నుండి డోన్ వైపు వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు ప్రత్యామ్నాయ రహదారిని తాత్కాలికంగా నిర్మాణం చేయడంతో సంబంధిత రహదారి వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో వాహనదారులు బనగానపల్లె, వెల్దుర్తి, ఇతర ప్రాంతాల మీదుగా డోన్ వైపు వెళ్లాల్సి వచ్చింది. అలాగే హెచ్‌కొట్టాల సమీపంలోని ముచ్చట్ల వాగు పై వంతెన నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు సరైన ప్రత్యామ్నాయ రహదారిని ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం తేరుకున్న గుత్తేదారులు రహదారులను పునరుద్దరించడంతో వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అలాగే బేతంచెర్ల నుండి రామళ్లకోట వరకు డబుల్ రోడ్ నిర్మాణ పనులను ఓ గుత్తేదారు చేపట్టడం జరిగింది. రహదారులు వేసేటప్పుడు రైతులకు వారి సాగు పొలాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలను చేపట్టాలని నిబంధనలు ఉన్నప్పటికి గుత్తేదారులు పట్టించుకోకుండా తమ పని తాము కానిస్తామన్నట్లు చకచకా రోడ్డు వేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొలాల్లో వర్షపు నీరు కుంటలను తలపించే విధంగా నిలిచిపోయింది. తమకు ఖరీఫ్ సీజన్ సాగుచేసుకునేందుకు సమయం వచ్చిందని వర్షపు నీరు ఆగకుండా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేస్తామన్న గుత్తేదారు పలకడంలేదని రైతులు వాపోతున్నారు. అదును తప్పితే పంట సాగు చేసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ముద్దవరం వద్ద చెరువుకట్టను రహదారి కోసం అధికంగా ఎత్తు లేపడంతో వాటి కింది పొలాలు వర్షపు నీటితో కుంటను తలపించేలాగా వర్షపు నీరు ఆగాయని దీంతో ఖరీఫ్ సీజన్ సాగు చేసుకోవడం సాధ్యంకాదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటి పై గుత్తేదారులు దృష్టిపెట్టేలాగా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సిపియస్ నాయకులు



**వెలుగోడు,జూన్ 10,ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని ఆయన స్వగృహం నందు ఏపిసిపిఎస్‌ఇఎ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జహీర్‌అబ్బాస్,రాజేష్‌కుమార్,రాశత్, రమణ కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గానికి సంభంధించిన సిపిఎస్ ఉద్యోగులపై ఉన్న కేసుల విషయం చర్చిచారు. కేసుల ఉపసంహ్మారణకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## జయనాగేశ్వర్‌రెడ్డిని కలిసిన మండల టిడిపి నాయకులు



**పెద్దకడుబూరు,జూన్ 10,ప్రభాతవార్త :** స్వర్గీయ బివి మోహన్‌రెడ్డి ముఖ్య అనుచరులు మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాగమ్మ గారి హనుమంతురెడ్డి,విజయ్‌కుమార్,సిద్దప్ప,సుదర్శనం,ఇసాక్ తదితరులు సోమవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే,బివి తనయుడు జయనాగేశ్వర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో పెద్దకడుబూరు మండలం ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో ఉండేదని అప్పుడు బివి మోహన్‌రెడ్డితో మండల టిడిపి నాయకులకు మంచి సంబంధాలు ఉండేవని ఆయన కొడుకు రెండోసారి ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా గెలవడంతో శాలువా,పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. బివి జయనాగేశ్వర్‌రెడ్డికి చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నరాజుపాలెం తండాలో విజయోత్సవ సంబరాలు

### - భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటాం - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్ ,జూన్ 10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చిన్నరాజుపాలెం తండాలో టీడీపీ నంద్యాల జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విజయోత్సవ కార్యక్రమంలో ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరిస్తూ ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి గ్రామంలోని అమ్మవారి గుడికి వెళ్లి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ బీసీ జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అలాగే బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపేందుకు బీసీ జనార్ధన్‌రెడ్డి కృషి చేస్తారని ఆమె తెలిపారు. బీసీ కుటుంబం పై ఉన్న అపరమైన అభిమానానికి ప్రతిఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆమె స్తానిక నాయకులతో కలిసి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. అలాగే అతిధ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీబోల్తా :-తప్పిన ప్రాణాపాయం



**మంత్రాలయం,జూన్ 10,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా సోమవారం ఓ లారీ బోల్తాపడింది.అయితే లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులకు ప్రాణాపాయం తప్పింది.వివరాల మేరకు జిల్లాకేంద్రమైన కడప పట్టణం నుండి మహారాష్ట్రలోని పూణే పట్టణానికి ఓ లారీలో బైరైటీస్ పౌడర్‌ను తీసుకెళుతుండగా కల్లుదేవకుంట గ్రామ సమీపంలో ఓ ఆవును తప్పించబోయి డ్రైవర్ లారీని పొలంలోకి దూసుకెళ్ళింది.లారీ అదుపుతప్పి బోల్తా పడింది.ఈ సంఘటనలో లారీలో ఉన్న డ్రైవర్,క్లీనర్‌కు ప్రాణాపాయం తప్పింది.తద్వారా డ్రైవర్,క్లీనర్ ఇద్దరూ ఊపిరి పీల్చుకున్నారు.

## సిద్దేశ్వరం అలుగు వెంటనే నిర్మించాలి



**నందికొట్కూరు,జూన్ 10,ప్రభాతవార్త:** సిద్దేశ్వరం అలుగు నిర్మాణపు పనులు వెంటనే చేపట్టాలని రాయలసీమ రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కొరకు ఉద్యమించిన ఎనిమిదవ వార్షికోత్సం సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి అధ్యక్షతన సంగమేశ్వరంలో సమావేశం నిర్వహించారు, ఈ సంధర్భంగా దశరథరామిరెడ్డి, సి.పి.ఐ.రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.రంగనాయకుడు, పి,వేంకటేశ్వర్లు, బాబాఫకృద్దీన్ మాట్లాడుతు రాయలసీమ జిల్లాల కరువు నివారించాలంటే శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో 854 అడుగుల నీరు ఉండాలని ఆనీరు నిల్వ ఉండాలంటే సిద్దేశ్వరం అలుగు నిర్మాణం తప్పని సరిగా నిర్మించాలని 8 ఏళ్ళుగా ఉద్యమిస్తున్నామని అయిన పాలకులకు చీమకుట్టి నట్టుగా లేదని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు తిరిగి చంద్రబాబునాయుడును గెలిపించారని రాయలసీమ వాసిగా బాబు మాట నిలబెట్టుకోవాలని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కష్ణానదిపైన తీల వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించిందని దాని వలన ఎలాంటి ఉపయోగంలేదని అదే స్థానంలో బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంఘం నాయకులు పాల్గొనా న్నరు.

## గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి



**ఆళ్లగడ్డ, జూన్ 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో గొడవలు సృష్టించేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌లోని అహోబిలంలో టోల్‌గేట్ డబ్బులు కలెక్షన్ విషయంలో టిడిపి, వైఎస్సార్‌సీపీకి చెందిన గొడవలు చేసుకున్నారని సమాచారంతో సోమవారం ఆహోబిలంలో పర్యటించి రెండు వర్గాల వారితో మాట్లాడి గొడవలకు గల కారణాల గురించి విచారణ చేశారు. అనంతరం రెండువర్గాలకు చెందిన కుటుంబాల వారితో మాట్లాడుతూ మీరు ఎలాంటి గొడవలకు, విబేధాలకు వెళ్లరాదని ఒక్కసారి ఏదైనా జరగకూడనిది జరిగితే కుటుంబం మొత్తం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుందన్నారు. మీకు ఏదైనా సమస్య వుంటే పోలీస్‌వారిని సంప్రదించాలని లేదా నాకైనా సమాచారం అందించాలన్నారు. పోలీస్‌వారు తప్పక న్యాయం చేస్తారని ఆయన తెలిపారు. అనంతరం ఆహోబిలంలో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్‌ను క్యూఆర్‌టి టీమ్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో ఎల్లప్పుడు అ ప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే సబంధిత అదికారులకు సమాచారం అందించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచి డిఎస్పీ సంతోష్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు, ఆళ్లగడ్డ డిఎస్పీ షర్పుద్దిన్, ఆళ్లగడ్డ రూరల్ ఇన్‌స్పెక్టర్ హనుమంత్‌నాయక్, రిజర్వు ఇన్‌సెక్టర్ నాగభూషణం, ఆళ్లగడ్డ రూరల్ ఎస్‌ఐ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ముస్లీంల పెళ్ళిళ్ళకు ఉచితంగా షాధిఖాన



**నందికొట్కూరు,జూన్ 10,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని పేద ముస్లీంల పెళ్ళిళ్ళకు సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ యం.పి.బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు పట్టణంలోని షాధిఖానాలో ఉచితంగా పెళ్ళిళ్ళు జరుపుకోవచ్చునని తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ నాయకులు మొల్ల రుస్తుంబేగ్, సయ్యద్ రహాంతుల్లా తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హాయాంలో షాధిఖానా నిర్మించడం జరిగిందని ఉచితంగా ఇవ్వాల్సిన షాధిఖానాను కొంత మంది స్వాధీనం చేసుకొని వ్యాపారం చేయడంతో పేదలు ఇబ్బందులు పడుతుండడం వలన బైరెడ్డి ఆదేశాల మేరకు మేము స్వాధీనం చేసుకొన్నామని ఇకపై ప్రతి పేద ముస్లీం కుటుంబాలు పెళ్ళిళ్ళను నామమాత్రపు ఖర్చులు చెల్లించి వివాహాలు చేసుకోవచ్చునని వారు తెలిపారు. నిరంతరం పేదల కొరకు, ఆడబిడ్డల గురించి ఆలోచించే తమ నాయకుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, యం.పి. బైరెడ్డి శబరిరెడ్డి సూచనల మేరకు ఇవ వ్వడం జరుగుతుందని కావున ముస్లీంలు ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలని వారు తెలిపారు.

## రామమలుపురంలో శిలాపలకలు ద్వంసము



**నంద్యాల,జూన్ 10,ప్రభాతవార్తప్రతినిధి :** పల్లె సీమలు దేశ ప్రగతికి పట్టుకొమ్మలు అక్కడ అబివృద్ధి జరిగిందంటే అరాష్ట్రం అ నియోజక వర్గం అబివృద్ధి పుంతు లేస్తుందని అర్థము అందు కోసం ప్రజల చేతఎన్నుకున్న ప్రజాప్రతినిదులు ప్రభుత్వం నుండి నిదులు సమకూర్చి గ్రామాల్లో వివిద పనులు చేస్తారు వాటిని అయా ప్రజాప్రతినిదుల బొమ్మలు ఇతర వాటిని ఏర్పాటు చేసిఅవిస్కరించడము అనవాయితీ .అయితే ప్రభుత్వం మారి అ నాయకుడు కూడా మార్పు జరిగినపుడు నూతనంగా ఎన్నికైన నాయకుడు తన సత్తా చూపించి మరిన్ని నిదులు తెచ్చి అక్కడ మరో శిలాపలకలను ఏర్పాటు చేయాలని కాని గతంలో ఏర్పాటు చేసిన దానిని ద్వంసము చేయడము విషసంస్కృతి అంటారు.అలాంటిదే అదివారము రాత్రి తెలుగు,దేశం పార్టికి చెందిన శిలాపలక, అలాగే వైసిపికి చెందిన శిలాపలకలు ద్వంసం కాఇడముతో అక్కడ ఇగ్రామా నాయకులు ఒకరిపై మరొకరు అరోపనులు చేసుకుంటున్నారు.నంద్యాల రామమలుపురంలో చోటు చేసుకుంది.వివరాలోకి వెల్లితే నందా ్యల మండలంలోని రాయమలుపురం గ్రామంలో పలు అబివృద్ధి పనులు సిసిరోడ్డు ఇతర పనులు చేపట్టింది.అందులో బాగంగా శిల్పారవిచంద్రకిశోరురెడ్డి పేరున శిలాపలకను ఏర్పాటు చేశారు అయితే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టి ఓటమి చెందినది.నంద్యాల నియోజక వర్గంలో శిల్పారవి ఓటమి చవిచూశారు. అయితే ఇదే అదునుగా బావించిన గ్రామంలోని కొందరు శిల్పారవి పేరున ఏర్పాటు చేసిన శిలాపలకను ద్వంసము చేశారు అయితే అదే తరహాలో యన్‌యండి ఫరూక్ ప్రస్తుత యంఎల్‌ఎ శిలాపలకను కూగడా ద్వంసం చేశారు.దీనితో గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పోలీసులకు పిర్యాదు చేయడము జరిగింది.అలాగే తెలుగు దేశంనాయకులు కూడ పోలీసులకు పిర్యాదు చేయడము జరిగింది.ఇంతకి ఎవరు ఎవరి శిలాపలకలను ద్వంసము చేశారు. గ్రామంలో ఘర్షనలుకు తెర లేపడానికి ఎవరైన అగంతకులు ఈవి పని చేశారా? అనేది పోలీసులు విచారణ చేసి తేల్చాచిన అవసరము ఎంతైన ఉంది.

## గౌరినాథ్ అంత్యక్రియలకు హాజరైన టి.డి.పి నాయకులు



**వెల్దుర్తి,జూన్10,ప్రభాతవార్త :** మండల పరిదిలోని బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో వైసీపీ వారు హత్య చేసినటు వంటి గౌరినాథ్ చౌదరి అంత్యక్రియలకు వారి గ్రామంలో జరుగగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె.యిశ్యాం కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు,రాష్ట్ర ఉపాద్యాక్షులు మీనాక్షినాయుడు,రాష్ట్ర కార్యదర్శి ఎర్రసాని నాగేశ్వర యాదవ్,కె.ఇ రుద్రఫణగౌడు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.పార్టి పతాకంను ఆవిష్కరించారు.అలాగే పతాకంంను మృతుడిపై ఉంచి శ్రద్దాంజలి ఘటించారు.అనంతరం పార్టి జిల్లా నాయకులు వారికి ధైర్యం చెప్పారు.వారికి పార్టి అన్ని విదాలుగా అండగా ఉంటుందన్నారు.ఈ విషయంను అధినేత దృష్టికి తీసుకొని వెల్లి నిందుతులను చట్టప్రకారం శిక్షిస్తామన్నారు. ఈ అంతిమ యాత్ర కార్యక్రమంలో జిల్లా టి.డి.పి నాయకులు సుబ్బరాయుడు,బొమ్మన శి వశంకరరెడ్డి, కాంతరెడ్డి,పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, బలరాంగౌడు,జానేశ్వరగౌడు తదితరులు పా ల్గొన్నారు.

## ఇలా ఎప్పుడూ జరగలేదు....

### - పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలి

**మిడుతూరు, జూన్10, ప్రభాతవార్త;** ఆదివారం రాత్రి ఓర్వకల్లు బస్సు సర్వీస్ డ్రైవర్, కండక్టర్లపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. గతంలో మునుపెన్నడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని పోలీసులు అనుమానితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నందికొట్కూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఓర్వకల్లుకు వెళ్లి తిరిగొస్తుండగా రాత్రి సుమారు 8 గంటల సమయంలో చింతలపల్లి గ్రామ సమీపంలో రహదారిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వస్తున్న బస్సును నిలబెట్టి డ్రైవర్, కండక్టర్లపై దాడి చేసి బస్సు అద్దాలు పగలగొట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు కూడా ఇద్దరు లేక ముగ్గురు ఉన్నట్లు తెలిసింది. గతంలో మిడుతూరు మండలంలో ఇలాంటి సంఘటనలు జరగలేదని, ఆదివారం జరిగిన సంఘటనతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఎందుకంటే రాత్రిపూట మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో బస్సుల్లో ప్రయాణం చేస్తుంటారు. కానీ ఇలాంటి సంఘటన జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు అంటున్నారు. సంఘటన స్థలంలో అనుమానితులు వదిలిపోయిన వాహనం ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉంది. అయితే నారా చంద్రబాబునాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎస్ఐ జగన్‌మోహన్, సిబ్బంది అమరావతికి బందోబస్తుకు వెళ్లారు. అయితే ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారే కానీ అనుమానితులను ఇంకా గుర్తించలేదు. బందోబస్తు కార్యక్రమం ముగిశాక భవిష్యత్‌లో ఇలాంటి సంఘటన జరగకుండా అనుమానితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## నారపురెడ్డి అరెస్టు - రిమాండ్

**కొలిమిగుండ్ల, జూన్ 10, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామం వద్ద ఉన్న నారపురెడ్డి ప్యాక్టరీలో కూలీపనిచేస్తున్న మామిడాకుల నాగన్న కుమారుడు రాజు (45) యజమాని నారపురెడ్డి పనికిరాలేదని తీవ్రంగా మందలించడంతో జీర్ణించుకోలేక 02-04-2024న పురుగుల మందు తాగి మరణించడం జరిగింది. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నారపురెడ్డి మీద కేసు నమోదు చేయడం జరిగింది. నారపురెడ్డి ఇంతవరకు తప్పించుకుని తిరుగుతున్నా వ్యక్తిని సోమవారం ఆళ్లగడ్డ డిఎస్పీ షర్ఫుద్దిన్ అధ్వర్యంలో అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచి రిమాండ్‌కు పంపినట్లు సిఐ గోపినాథ్‌రెడ్డి తెలిపారు.